జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 1 | జనవరి | 2026 • పేజీలు : 5



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:** జిల్లా ప్రజలందరికీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు

మిగతా 2 లో...

## భద్రాద్రి రామయ్య ఆలయానికి...

# నూతన శోభ

- జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష
- భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి
- దశల వారీగా మూడు ఏళ్ళలో విస్తరణ పనులు పూర్తి చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన
- కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ కమీషనర్ కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

### భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్ తో సమీక్షించిన మంత్రి తుమ్మల

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. మార్చి 2026 లో శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ. 34 కోట్లు విడుదల చేయడం తో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల

మిగతా 2 లో...





## సీఎం రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని తన స్వగృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి ఆకాంక్షించారు, అదేవిధంగా రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో జీవనం గడపాలని భగవంతుని కోరుకుంటున్నాననీ అన్నారు.

## టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:** టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యచందన,సంబంధిత శాఖల అధికారులతో

మిగతా 2 లో...

## ముగిసిన మూకమామిడి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- "జెండా ఏదైనా... అభివృద్ధే నా ఏజెండా"
- యువతకు ప్రోత్సహిచటానికి రూ 5.7 కోట్ల వ్యయంలో మండలంలో మినీ స్టేడియం
- నియోజకవర్గంలో త్వరలో క్రీడా అకాడమీ ఏర్పాటు
- ఎమ్మెల్యే జారే



క్రీడాపోటీలకు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు

**ములకలపల్లి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:** మండలంలోని మూకమామిడి గ్రామంలో మూడు రోజుల పాటు

మిగతా 2 లో...

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి... )

శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సేకరించిన విద్యాసామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ముగిసిన మూకమామిడి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



(మొదటి పేజీ తరువాయి... )

నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్ లో సీతాయిగూడెం పంచాయితీ సుదీర్ అన్న టీమ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, చౌటిగూడెం టీమ్ రెండో స్థానం, జిన్నెలగూడెం టీమ్ మూడో స్థానం, మూకమామిడి కమిటీ టీమ్ నాలుగో స్థానంలో నిలిచాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే సంకల్పంతో రూ.5.7 కోట్ల వ్యయంతో ములకలపల్లి మండలంలో అన్ని హంగులతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, అలాగే నియోజకవర్గంలో త్వరలోనే క్రీడా అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "జెండా ఏదైనా అభివృద్ధే నా ఏజెండా"గా పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేలు మిత్రసేన, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావుల కంటే కనీసం ఒక్క శాతం అయినా ఎక్కువ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం నుంచి వంద మంది యువతకు పోలీస్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులు చవ్వ ప్రశాంత్, అశోక్లను ఎమ్మెల్యే అభినందించారు. టోర్నమెంట్ కు జిల్లా కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించి, టీమ్ లకు ఏకరూప దుస్తులు, విజేతలకు షీల్డ్ లు, నిర్వహణకు సహకారం అందించడంతో పాటు రెండో బహుమతిగా ఫ్రిజ్ను అందజేశారు. మొదటి బహుమతిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మూడో బహుమతిని తిరుపతి రెడ్డి, నాలుగో బహుమతిని స్థానిక సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి , రామకృష్ణలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి , జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, నాయకులు అడపా నాగేశ్వరరావు, అనుమల సత్యనారాయణ, గాడి తిరుపతి రెడ్డి, గుంపుల రవితేజ, కారం సుదీర్, కౌలూరి ప్రసాద్, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య ఆలయానికి నూతన శోభ

(మొదటి పేజీ తరువాయి... )

విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని, ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి. భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664 లో భక్త రామదాసు నిర్మాణం చేయడం జరిగిందని, పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు, రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయనీ, అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

### నమూనాలు సిద్ధం...

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.

### గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి , గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగు నీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

2003 లో 2015 లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమీషనర్ కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల ప్రభుత్వ విధానం వివరించారు.

## టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి... )

కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 2026లో 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ తెలిపారు, టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఇందులో భాగంగా సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయని, ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్ వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్ ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి, అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు. పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముందుగానే జనరేటర్లు, ఇన్వర్టర్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందే చేరుకోవాలని, పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేట్లు మూసివేయాలని తెలిపారు. ఒకసారి గేట్లు మూసిన తరువాత ఎవరికీ లోపలికి అనుమతి ఉండదని, అలాగే పరీక్ష సమయం పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేదా లోపాలు తలెత్తితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెట్ పరీక్షలు ప్రశాంతంగా, నిర్వహించే దిశగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి , ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యను అందిస్తున్నాం

### పాఠశాలల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలి... ఎంఈఓ పి.ప్రసాద్ రావు




**అశ్వారావుపేట, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యా దశ నుండి ఉత్తమ విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ఎంఈఓ పి ప్రసాద్ రావు అన్నారు. బుధవారం అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి, పాఠశాలకి మంజూరైన పూర్వ ప్రాథమిక విద్యా సామాగ్రిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో తరగతి గదులను ఆకర్షణీయమైన పెయింటింగ్ లతో తీర్చిదిద్దడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి ఈ బొమ్మల యొక్క ప్రాముఖ్యతను తెలియచెప్పాలన్నారు. ప్రతి విద్యార్థిని శక్తిసామర్థ్యాలను ఉపాధ్యాయులు గుర్తించి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల సర్వేతో పాటు రికార్డుల నిర్వహణ నిరంతరియ ప్రక్రియన్నారు. అనంతరం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మంజూరైన ఏకరూప దుస్తులను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి హరిత, సి ఆర్ పి ప్రభాకరాచార్యులు, సి సి ఓ మహబూబ్, హెచ్ఎం పీ. నాగలక్ష్మి , విద్యా వాలంటీర్ కే దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం : పల్లె బాటలో అధికారులు





**గుండాల డిసెంబర్ 31ప్రజా జ్యోతి:** వినియోగదారులకు మెరుగైన న్యాయమైన విద్యుత్తును అందించడమే తమ ధ్యేయమని ఎన్ పి డి సి ఎల్ డైరెక్టర్ ఆపరేషన్ అధికారి మధుసూదన్ సీఈ ఆపరేషన్ అధికారి రాజు చౌహాన్ అన్నారు బుధవారం గుండాల మండలంలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు మామ కన్ను గుండాల విద్యుత్ ఉప కేంద్రాలను పరిశీలించారు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ముత్తాపురం గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు రైతులు సొంతంగా విద్యుత్ పనిని ఏమి చేయొద్దని కోరారు రైతులు బోర్ మోటార్ల దగ్గర కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు విద్యుత్ భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును అందించుటకు ట్రాన్స్కో సీఈ రామ కుమార్ డి ఈ స్వామి లతో చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు లోడ్ వివరాలను అడిగి తెలుసుకుని లో వోల్టే సమస్య లేకుండా చూడాలన్నారు రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలున్న తమ శాఖ అధికారులు అందుబాటులో ఉంటున్నారని వారితో సంప్రదించి పనులు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మహేందర్ రంగ స్వామి వెంకటేశ్వర్లు రామారావు జగదీష్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**చర్ల, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మూడవ రోజు సుందరయ్య కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేసారు .ఈ మెడికల్ క్యాంపు చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీలో ఏడు రోజుల ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా నిర్వహించామని ఎన్.ఎస్.ఎస్ పిఓ జి సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పిహెచ్సి నుండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక , హోమియోపతి డాక్టర్ పూజా తదితర వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్ లు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు. మెడికల్ క్యాంపులో బ్లడ్ టెస్ట్ , బిపి, షుగర్, బ్లడ్ టెస్ట్ వంటి పరీక్షలు నిర్వహించి రోగులకు మందుల పంపిణీ చేశారు. గ్రామంలోని వారు డాక్టర్ దగ్గర తమ సమస్యలు వివరించి వారికి ఉన్న వ్యాధులకు జాగ్రత్తలు తెలుసుకున్నారు .ఈ సందర్భగా వైద్యులు ప్రజలకు పాముకాటు, కుక్కకాటు, టీకాలు పరిసరాల పరిశుభ్రత ఆహారం వ్యాధుల నివారణ పై వివరంగా అవగాహన కల్పించారు . వైద్యం నిమిత్తం వచ్చినవారు తమ సందేహాలను అడిగి అవసరమైన సూచనలను తీసుకున్నారు. సుందరయ్య కాలనీ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వైద్య సేవలను పొందారు . ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు , ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆళ్ళపల్లి.డిసెంబర్31.ప్రజా జ్యోతి జిన్నెలగూడెం (మర్కోడు):** మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని జిన్నెలగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన చిట్టిమల్ల చంద్రయ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు బుధవారం వారి నివాసానికి చేరుకుని మృతుడి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మర్కోడు సర్పంచ్ సుతారి రమాదేవి మరియు ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సర్పంచ్ తమ వంతు సహాయంగా 2000 రూపాయల ఆర్థిక సాయాన్ని తక్షణమే అందజేశారు. ప్రభుత్వం నుంచి అందే పథకాలు ఆ కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుతారి కృష్ణ , వార్డు సభ్యులు పూణెం నరేందర్, కొమరం రామారావు, నాయకులు కొమరం నాగార్జున్, బందు మల్లేష్, కీసరి బాబు, పూణెం సురేష్‌మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రయ్య మృతికి సంతాపం ప్రకటించారు.



## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు అతిక్రమిస్తే కఠిన చర్యలు




**ఆళ్ళపల్లి. డిసెంబర్31.ప్రజా జ్యోతి:** ఆళ్ళపల్లి.నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో, కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించి పోలీసులు కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు.,ఆర్కెస్ట్రా, డీజేలు మరియు భారీ సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదు. నిబంధనలు మీరితే కేసులు నమోదు చేస్తారు.స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ బుధవారం సాయంత్రం 6 గంటల నుండే టేకులపల్లి, బోడు,ఆళ్ళపల్లి పరిధిలో 12 ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపడతారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు.పార్కులు, రోడ్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం.మైనర్లు బైక్ రైడింగ్ చేయకూడదు. ఒకవేళ మైనర్లకు వాహనాలు ఇస్తే, వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తారు. యువకులు బైక్ రేసింగ్‌లు, అతి వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పోలీసులు హెచ్చరించారు.ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. చట్టాన్ని గౌరవిస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకండి. పోలీస్ యంత్రాంగం(టేకులపల్లి సర్కిల్ )ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై రాజేందర్, బోడు ఎస్సై పి. శ్రీనివాసరెడ్డి,ఆళ్ళపల్లి ఎస్సైసోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత అమృతమ్మ జ్ఞాపకార్థం బెంచీ(బల్ల) పంపిణీ

**ఆళ్ళపల్లి.డిసెంబర్31.ప్రజా జ్యోతి:** మర్కోడు గ్రామ పంచాయతీలో దివంగత పంది అమృతమ్మ జ్ఞాపకార్థం గ్రామ ప్రజల సౌకర్యార్థం కూర్చునే బల్లను (బెంచీ) దాతలు యాసరపు శైలజ – జనార్ధన దంపతులు అందజేశారు. సామాజిక బాధ్యతగా వారు చేసిన ఈ వితరణను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ పాల్గొని బెంచీ ప్రారంభించారు.గ్రామాభివృద్ధికి మరియు ప్రజల సౌకర్యార్థం దాతలు ముందుకు రావడం శుభపరిణామమని వారు పేర్కొన్నారు. వార్డు సభ్యులు: పూణెం నరేందర్, కొమరం రామారావు, కొమరం నాగార్జున. సుతారి కృష్ణ, తాళ్లపల్లి వెంకన్న, వగలబోయిన లాలుబాబు, కీసరి బాబు, పూణెం సురేష్, యాసారపు బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సిపిఐ చరిత్రను వాడవాడల వివరించాలి

- ఘనంగా సిపిఐ శత వసంత వేడుక జరుపుకుందాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా






**చర్ల, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో బుధవారం చర్ల మండల సి పీ ఐ కౌన్సిల్ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో పాలెం సత్యనారా యణ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాష మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రాని కంటే ముందే సిపిఐ ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు సాగిస్తోందని తెలిపారు. ఎన్నో రాజకీయ పార్టీలు ఈ దేశం లో కనుమరుగైపోయాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సిపిఐ రానున్న మరో వందేళ్లు కూడా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ నూరేళ్ల త్యాగాలు ఉద్యమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సిపిఐ చరిత్రను వాడవాడల వివరించాలని సూచించారు శత వసంత ఉత్సవ ముగింపు సభ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో 5 లక్షల మందితో అట్టహాసంగా నిర్వహిస్తున్నామని, ప్రపంచ దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. ఈ ముగింపు సభ దేశ రాజకీయాలలో సువర్ణ అధ్యాయంగా మిగల నుందని, కమ్యూనిస్టుల పని అయిపోయిందని అవాకులు చవా కులు పేలే వారికి ఇదో గుణపాఠం కానుంది అన్నారు. ప్రపంచం యావత్తు నేడు కమ్యూనిస్టుల పాలనను కోరుకుంటున్నాయని గుర్తు చేశారు. శత వసంత ఉత్సవ సభ ప్రచార జాత ఈ నెల మూడవ తేదీన చర్ల మండల కేంద్రం నుండి ప్రారంభమై 7వ తేదీన సుజాతనగర్ మండల కేంద్రంలో ముగుస్తుందని, ఈ జాత ప్రారంభానికి సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె నారాయణ ప్రధాన అతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. ముగింపు సభకు భారీ ఎత్తున జనాలను తరలించాలని, ఇందుకోసం ఇప్పటినుండే కార్యాచరణ ప్రారంభించాలని చెప్పారు. ఈ సమావేశంలో సి పీ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు. జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శులు కోటి.ముత్యాలరావు. చల్లా లక్ష్మీనారాయణ. సీనియర్ నాయకులు. నూప తిరుపతిరావు. నానిపల్లి. భద్రం. మండల ఆర్గనైజర్.,ఎస్ కె జాకీర్ హుసేన్. సర్పంచులు. తిప్పాపురం. నూప సునీత. కుర్నాపల్లి శ్యామల తిరుపతి రావు. ఉప సర్పంచులు. మడివి శ్రీనివాస్. కల్లూరి సీతారాములు. ఉప్పులూరి వెంకట నరసింహ. గాయం సీతారావమ్మ. కాకర్ల అనుసూర్య. కూడే రెక్కల రాజారావు కట్ట ముత్తయ్య మోట్ల రాజు మడివి దేవయ్య మడకం సుక్కయ్య వెంకట్ అడ్డం సింగయ్య మీడియం లక్ష్మయ్య డబ్బా శంకర్ ఆంద్రు వామనరావు. సోడి సీతారాములు. కంచర్ల వెంకటేశ్వర్లు స్మృతులు నరసయ్య. కోట శంకర్.. మల్లన్న నాగేశ్వరరావు. అడవి అన్నపూర్ణ. కారం వెంకటేశ్వరరావు. రామారావు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్షుడిగా తీగల క్రాంతి కుమార్



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 31 – ప్రజాజ్యోతి:** సింగరేణి లో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి , ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ లు సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా తీగల క్రాంతి కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తీగల క్రాంతి కుమార్ సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు అత్యంత సన్నిహితుడుగా , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ కార్మికుల మన్ననలు పొందిన నాయకుడని , ఈ నియామకం పట్ల సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని , కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఐఎన్టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాపై నమ్మకంతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి , జిల్లా మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి కార్మికుడి పక్షాన ముందుండి పోరా టం చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## క్వార్టర్స్ కోసం కౌన్సిలింగ్ ను నిర్వహించిన యాజమాన్యం



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 31 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 13మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 13 దరఖాస్తులకు గాను 05 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 01 ఒక్కరు కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. 07 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో డివై పిఎం జి. హరీష్, గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి సెంటర్ కమిటీ మెంబర్ బి. రాజేశ్వరరావు, ఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## బసవతారకం కాలనీలో సర్పంచ్ కాశమ్మకు ఘన సన్మానం



**పాల్వంచ (టౌన్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):** పాల వ్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికైన జర్పుల కాశమ్మను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బసవతారకం కాలనీలోని సర్పంచ్ కాశమ్మ స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు ఆమెకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతాయుతంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు భవానీతో పాటు గ్రామస్థులు,నాయకులు తదితరులు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సరీ పనులు వెంటనే ప్రారంభించాలి





- **ఎంపీడీవో విజయ భాస్కర రెడ్డి**

**పాల్వంచ (టౌన్),డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయ(తీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి మాట్లాడు తూ, కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల ద్వారా నర్సరీ పనులు తక్షణమే ప్రారంభి చి బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలని సూచించారు.అలాగే వన మహోత్సవం కార్యక్రమంలో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీళ్లు పోస్తూ సంరక్షణ చేపట్టాలని,ఇందుకు వాచ్ అండ్ వార్డు పేమెంట్లు చెల్లించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ అయిన ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల మస్టర్ పే మెంట్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీఓ చెన్నకేశవులు,ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్యతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర స్థాయి సిబ్బంది,సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాగా స్కూల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**కొత్తగూడెం, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):** మేదరబస్తి లో గల శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించ రు.విద్యార్థులు రంగురంగుల కాస్ట్యూమ్స్‌తో సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కేక్ కట్టింగ్, నృత్యాలు, పాటలు, స్కూల్ స్టాఫ్‌కు నిర్వహించిన ఫన్నీ గేమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మల్లారపు వర ప్రసాద్ మరియు మల్లారపు కవిత విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేశ్వర రావు,రాంబాబు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జెన్కో–కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో 1535 క్యాలెండర్ ఆవిష్కరణ




**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ):** బుధువారం మధ్యాహ్నం 12.30 గంటలకు తెలంగాణ జెన్‌కో కాంప్లెక్స్‌తో పాటు నాలుగు కంపెనీల పరిధిలో 1535 యూనియన్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం కేటీపీఎస్ కాంప్లెక్స్లో నిర్వహించబడింది.కార్యక్రమంలో 1535 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాము, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డి.రాధాకృష్ణతో పాటు రాష్ట్ర నాయకులు పుట్టా నాగేశ్వరావు, అంబాల శ్రీనివాసరావు,రాంబాబు, సాంబయ్య,ఎం.నరసింహారెడ్డి,రమేష్,వెంకటేశ్వరావు,ధనయ్య, బాలాజీ, కృష్ణ, ఎల్లయ్య,రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం, రీజనల్ నాయకత్వం,ఆర్టిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 1535 యూనియన్ నాయకత్వం మరింత వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **మండల యువజన అధ్యక్షుడు, పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ బాబు**



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మం డల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్ బాబు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో కూడిన జీవితం అందించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ, నూతన సంవత్సర ఆరం భం మన సమాజానికి కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త విజయాలకు నాంది కావాలని అన్నారు. మండల అభివృద్ధికి యువత కీలక పాత్ర పోషించాలని, అందరూ ఐక్యంగా కృషి చేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఇదే సందర్భంగా పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు వేముల నరేష్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పెద్దిరెడ్డిగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సహకారం, ఆశీస్సులు ఎప్పటికీ తనకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బెంచీలు వితరణ



**టేకులపల్లి,డిసెంబర్31,ప్రజాజ్యోతి:** పాల్వంచ నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీ సిఎస్ఆర్ పథకం నుంచి టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బుధవారం 50 బెంచీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడద్దని, స్టూడెంట్ డెస్క్ బెంచీలను ప్రభుత్వ కళాశాలకు వితరణ చేసినందుకు నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విధంగా పాఠశాలలకు కళాశాలలకు వితరణ చేయడం వలన ప్రైవేట్ కళాశాలకు దీటుగా ఉండి విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో వైపు మొగ్గు చూపుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడు గుండెపోటుతో మృతి



**టేకులపల్లి,డిసెంబర్31,ప్రజాజ్యోతి:** టిఎస్ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు గుండెపోటుతో మరణించిన ఘటన టేకులపల్లి మండలం గోలియా తండా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సులానగర్ గ్రామానికి చెందిన సూరేపల్లి రాములు (70) భార్య,ఇద్దరు కూతుర్లు,పెద్ద కూతురు వివాహతురాలు,కాగా చిన్న కూతురు మానసిక వికలాంగురాలు గ్రామంలోని రోజువారి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తాడు అని తెలిపారు.బుధవారం తన భార్య కూతురుతో కలిసి ఆర్టీసీ బస్సులో టేకులపల్లిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు తన, కూతురి పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి వస్తుండగా మార్గమధ్యంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో బస్సులోనే ఒకసారి గా కుప్ప కూలిపోగా వెంటనే స్పందించిన తోటి ప్రయాణికులు సిపిఆర్ చేసి టేకులపల్లిలోని రిమ్స్ హాస్పిటల్ తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించాడని నిర్ధారించారు.